# ఆమె..అతడు

**– అభిమన్యు**

ఆకాశం మేఘావృతమై వుంది. వర్షం చాలా సేపటినుంచి చిన్నగా కురుస్తోంది ఆకాశం నుంచి నీటి దారాలు వ్రేలాడదీసినట్లు.

పెద్దగా గాలి వీచినప్పుడు మాత్రం వాన తుంపరలు కిటికీగుండా ఆమె ముఖాన్ని ముద్దాడుతున్నాయి.

ఆమె కిటికీ దగ్గర మంచం మీద పడుకుని వుంది. లేచి కిటికీ రెక్కలు మూయాలని వుంది. అయినా బద్ధకం.

ఎందుకో తెలుసా?

ఆమె అతని ఊహల్లో ఊయలలూగుతోంది.

ఆమె అతని తలపుల వానలో తడిసిపోతోంది.

ఏమాత్రం కదిలినా ఆమె ఊహల ఊయల తెగిపోదూ...?

అతని తలపులు వాన ముందు ఈ వాన ఏపాటిది?

చిత్రం ఏమిటంటే ఇలాంటి వాన అంటే ఆమెకు చాలా ఇష్టం. సి-త్రూ నైటీ వేసుకుని గుండెల మీద చేతులు మడి వేసుకుని నీలిమేఘాల్లాంటి కురులను విరబోసుకుని శంఖంలాంటి మెడను చిన్నగా పైకెత్తి ఆ సన్నని వానలో తడుస్తూ తిరిగేది. పూర్తిగా తడిసిన తరువాత తన గదికి వచ్చి నిలువుటద్దంలో తడిసిన అవయవ బింకాలను తనివితీరా మురిపెంగా చూసుకుని మురిసిపోతోంది.

ఈ అవయువ సంపదను కొల్లగొట్టే మన్మధుడె వడోకదా?

ఎక్కడో పిడుగుపడినట్లు పెద్దగా శబ్దం. ఆకాశానికి చిల్లు పడిందా? ఏమో...? ఆమె మనసు మాత్రం చిల్లు పడింది.

ఆ రోజు తన స్నేహితురాలి పెళ్లిలో... పళ్లెంలో పన్నీరుబుడ్డీ, గంధం గిన్నె పట్టుకుని వస్తుంటే ఆమె భుజానికి ఎవరిదో భుజం తగిలింది. ''ఎవరబ్బా'' అని చూసింది.

నిముషకాలం ఆమె స్థాణువైపోయింది. ఆశ్చర్యంతో ఆమె కనురెప్పలు రెపరెపలాడాయి. అందమైన అతను చిన్నగా నవ్వి 'సారీ' అన్నాడు.

భూలోకానికి గంధర్వులు అప్పుడప్పుడు విహారానికి వస్తుంటారని పురాణాల్లో చదువుకుంది. సినిమాల్లో చూసింది. నిజంగా ఇతను ఏ గంధర్వుడో కాదుకదా!

ఇంత చక్కటి అందమైన వ్యక్తిని తనెప్పుడూ చూడలేదు. అందానికి మారుపేరు స్త్రీ.. ఆ స్త్రీనే తలదన్నే ఈ పురుషుడు ఎవరబ్బా?

మన కవులు ఎంతసేపూ స్త్రీ అందచందాలు, ఒంపుసొంపుల గురించి వర్ణిస్తారేగానీ పురుషుల గురించి రాయరు. పురుషునికి ఉండవలసిన శక్తి సామర్ధ్యాలు కానీ అందచందాలు కావని వీరి అభిప్రాయమేమో! అందుకేనేమో తారుడబ్బాలకి, గెడకర్రలకి అందమైన భార్యలు. కాకి ముక్కుకు దొండపండులా.

పెళ్లి సరిగ్గా చూడనేలేదు. ఆమె కన్నులు అతడ్ని వెంటాడుతున్నాయి. ఆమె మనసు అతని కోసం పరుగులు తీస్తోంది.

ఆమె ఏ పనిలో వున్నా... ఎవరితో మాట్లాడుతున్నా అదంతా పరధ్యానమే. ఆమె ధ్యాస అంతా అతనిమీదే.

ఫలానా సినిమా హీరోలా... కాదు...కాదు... అదేదో బట్టల కంపెనీ మాడల్‌లా...కాదు...కాదు అచ్చు కాళిదాసు కలం నుండి జాలువారిన ప్రవరాఖ్యుడిలా వున్నాడు. మనోహరమైన అతని నవ్వుకి ఏ అమ్మాయి మనసు పారేసుకోక మానదు? అతని విశాలమైన ఛాతిమీద గువ్వలా ఒదిగిపోవాలని ఏ కన్నెపిల్ల అయినా ఆశించక మానదు.

ఆమె ఎంతోమంది మగాళ్లను చూసింది. కానీ తను ఇంతవరకూ ఇటువంటి సుందరాకారుణ్ని చూళ్లేదు. ఆమె మిస్ ఇండియా కాదు, మిస్ యూనివర్సల్‌కాదు. కానీ... స్టన్నింగ్ బ్యూటీ అంటే అతిశయోక్తి కాదు. ఆమె వెంట పడని మగాడు లేడు. ఆమె క్రీగంటి చూపుకి... చిరునవ్వుకి మతులు పోగొట్టుకున్న మగాళ్ల లేకపోలేదు. కానీ...కానీ... చిత్రం!

ఆమెకు అతను కావాలి. మనోహరమైన అతని రూపం కావాలి. అతనితో జీవితం కావాలి. 'లవ్ ఎట్ ఫస్ట్ సైట్'. ఆమె అతడ్ని ప్రేమిస్తోందా? ఏమో! దీన్ని ప్రేమ అంటారా? అయితే ఆమె అతడ్ని ప్రేమిస్తోంది.

ప్రేమ గుడ్డిది కావచ్చు.

ప్రేమ చీకట్లోనే పుడుతుంది. ఆఫ్‌కోర్స్!

చాలామంది ఆడపిల్లల్లాగే ఆమె అతడ్ని ప్రేమిస్తుంది. అతడ్ని కోరుకుంటోంది.

★★★

వాన ఉదయం నుంచి అలా పడుతూనే వుంది. వాతావరణం చల్లగా, మత్తుగా వుంది.

అతను అసహనంగా గదిలో తిరుగుతున్నాడు కాలు కాలిన పిల్లిలా. అతని వ్రేళల్లో సిగరెట్ పొగలు కక్కుతోంది. టీపాయ్ మీద విస్కీ గ్లాసు అతని కోసం చూస్తోంది.

ఆ రోజు తన ఫ్రెండ్ పెళ్లిలో ఆమెను అలవోకగా చూసాడు. అంతే! అప్పట్నుంచి రెప్ప వేయకుండా ఆ మెరుపుతీగనే చూస్తున్నాడు. అనుకోకుండా ఆకస్మికంగా ఆమె భుజానికి డాష్ ఇచ్చాడు. అప్పుడు ఆ బంగారుతీగ చూసిన చూపు ఇప్పటికీ, ఇప్పటికీ గుర్తుంది. ఎంత చక్కటి నయనాలు.

ఎవరో తలుపు తట్టిన శబ్దం అయింది. సిప్ చేస్తున్న విస్కీ గ్లాసు టీపాయ్ మీద పెట్టి తలుపు తెరిచాడు. ఒక్కసారిగా ఆకాశంలో పెద్ద మెరుపు మెరిసింది. అతని గుండె ఝల్లుమంది. ఎదురుగా 'ఆమె'.

పాలరాతి బొమ్మలా...

వెన్నెల సోనలా...

రతీదేవికి మారురూపులా...

వర్షానికి తడిసిన ఆమె యవ్వన సంపద అస్పష్టంగా దుస్తుల్లోంచి కనిపిస్తున్నాయి. తడిసిన ఆమె కురులు చంద్రబింబంలాంటి ఆమె మోవుమీద చిందరవందరగా పడి మరింత అందాన్ని తెచ్చిపెట్టాయి.

అతను తన చేతిని ముందుకు చాపాడు. ఆమె తన చెయ్యిని అందించింది. ఆహా! గుప్పెడు పారిజాత పుష్పాలు పట్టుకున్నంత హాయిగా వుంది.

వలచి వచ్చిన వనితను కాదనే మగధీరుడు ఈ సృష్టిలో ఎవరైనా వున్నారా?

అతను ఆమె తీగలాంటి నడుం మీద చెయ్యివేసి తనవైపు లాక్కున్నాడు. ఆహా! ఉన్నతమైన ఆమె



వక్షస్థలం అతని గుండెకు మెత్తగా తాకింది. ఒక్కసారిగా అతనికి ఏదో తెలియని మత్తు ఆవహించింది. మత్తు గొలిపే... రారమ్మని పిలిచే ఆమె కనులను సుతారంగా ముద్దాడాడు. స్త్రీలో మధురాతి మధురమైన శృంగారానికి నాంది అయిన తేనె లొలుకు ఆమె పెదవులను ముద్దాడాలని తమకంతో, ఆవేశంతో ఆమెను తన వైపు గట్టిగా అదుముకుని తన ముఖాన్ని ముందుకి చాపాడు.

మరుక్షణం ''అబ్బా'' అని నుదురు పట్టుకున్నాడు. కిటికీ ఊచలకి బలంగా తగిలి అతని నుదురు బొప్పి కట్టింది. గాలికి వర్షపు జల్లు ముఖాన్ని తడిపేసింది.

'బుల్‌షిట్' అని విసురుగా చేతిలోని గ్లాసు నేలకేసి కొట్టాడు.

అంత అందమైన పర్సనాలిటీగల అమ్మాయిని ఇంతవరకూ చూడలేదు. తను ఎంతోమంది అమ్మాయిలతో తిరిగాడు. తన అందమైన నవ్వుకి, చిలిపి చూపులకి ముఖ్యంగా తన పర్సనాలిటీకి ఏ అమ్మాయి అయినా ఇట్టే తన వలలో పడిపోతుంది.

అసలు ఆ రోజే ఆమెను తన ముగ్గులోకి లాగేద్దామని ప్రయత్నించాడు. కానీ అవలేదు. అద్దంలో తన అందాన్ని చూసుకుని గర్వంగా, తృప్తిగా నిట్టూర్చాడు.


★★★

రైల్వేస్టేషన్. ఎప్పుడూ సందడిగానే వుంటుంది. కాకపోతే ఇప్పుడు ఏదో ట్రైన్ రావడం, మరేదో ట్రైన్ బయలుదేరడానికి సిద్ధంగా వుండడంతో వచ్చిపోయే ప్రయాణికులతో వారికోసం వచ్చే బంధుమిత్రులతో, కూలీలతో, ప్లాట్‌ఫారమ్ వ్యాపారస్థులతో, టెలివిజన్‌లోని ప్రకటనల రొదలతో, అనౌన్సర్ బొంగురు గొంతుతో సందడిగా... ఏదో అమ్మవారి జాతరలా వుంది.

# కార్టూన్స్ వేయడం ఎలా? ①

★ సత్యమూర్తి సలహాలు






★ బి.వి.సత్యమూర్తి, శ్రీ సత్యసాయి డిజైనింగ్ స్టూడియోస్
11-4-661, రెడ్‌హిల్స్, హైదరాబాద్-500 004

ఆమె వడివడిగా నడుస్తూ చటుక్కున ఆగిపోయింది. ఆమె ఎవరికోసమైతే ట్రైన్ ఎక్కుదామని వచ్చిందో అతను అల్లంత దూరంలో అతను. తన ప్రియుడు. ఆ రోజు పెళ్లిలో అతన్ని చూసి మనసిచ్చింది. ప్రేమించింది. అతనితోనే తన జీవితమని ధైర్యంచేసి అతని ఊరికి బయలుదేరింది. కానీ...కానీ ఆమె అదృష్టం. అతనే ఆమె ఉన్న ఊరుకి వచ్చాడు.

అతను ట్రైన్ దిగి దిక్కులు చూస్తూ నడుస్తున్నవాడల్లా ఓ క్షణంపాటు ఆగిపోయాడు. జనం మధ్యలోంచి ఓ మెరుపుతీగ చకచకా నడుచుకుంటూ వచ్చేస్తోంది. అవును ఆమే. పని వుండి ఇక్కడికి వచ్చాడు.

ఈసారి ఎలాగైనా ఆమెను కలుసుకుని తన పని కానిచ్చేయాలని నిర్ణయించుకుని మరీ వచ్చాడు. అతని అదృష్టం బాగుండి వెదకబోయిన తీగ కాలికి తగిలినట్టు...

ఆమె అతడ్ని ప్రేమిస్తోంది.

అతను ఆమెను కామిస్తున్నాడు.

ఆమె అతని చూపులు కలుసుకున్నాయి. ఆనందంతో అటునుంచి అతడు, ఇటునుంచి ఆమె ఒకర్నొకరు కలవాలని వడివడిగా నడుచుకుంటూ వస్తున్నారు.

అతనితో జీవితం పంచుకోవాలని ఆమె.

ఈ జీవితంలో ఎలాగైనా ఆమెను పొందాలని అతను.

పూవులు ఎన్నోరకాలు. కానీ తుమ్మెద ఒక్కటే. దాని ధ్యేయం ఒక్కటే. పూల మకరందాలు జుర్రుకోవాలని.

''ఏమండోయ్! ఎక్కడికి అలా వెళ్లిపోతున్నారు? ఇదిగో ఈ చంటాడు చూడండి'' అని వెనుకనుంచి అతని భార్య అతని చెయ్యి పట్టుకుని ఆపింది.

ఎవరో బలవంతంగా ఆపినట్లు ఆగిపోయింది ఆమె. రెక్కలు తెగిన పావురాయిలా బాధాతప్త హృదయంతో అతనివైపు చూసింది. ''నీకు పెళ్లి అయిందా? పిల్లలు వున్నారా?'' అన్న నిజాన్ని చూసి కూడా ఆమె చాలాసేపటివరకూ నమ్మలేకపోయింది.

''నువ్వెంత మోసగాడివి'' అన్న ఛీత్కారపు చూపుతో తనను దాటి వెళ్లిపోతున్న ఆ అజంతా సుందరిని బేలగా, దీనంగా చూస్తుండిపోయాడు అతను. తన పంజాకి అందుబాటులో వున్న జింకపిల్లను ఎవరో బెదరగొట్టేసినట్లయింది. తన జబ్బ పట్టుకుని నడుస్తున్న భార్య చేతిని విదిలించాడు.

తన ప్రేమ విఫలమైనందుకు, అతనెవరో తెలియక గుడ్డిగా ప్రేమించినందుకు తనని తాను తిట్టుకుంది. ఏం చేయాలో తెలియక నిండుకున్న కుండలా అక్కడ బల్లమీద కూర్చుంది ఆమె.

ఎదురుగా 'వెల్‌కమ్' బోర్డు ప్రక్కన రైల్వేవారు అంటించిన వాల్‌పోస్టర్ ఆమెను ఆకర్షించింది. అది చూసి దానిమీదున్న స్లోగన్ చదివి తనలో తానే నవ్వుకుంది.

''ఒక అమ్మాయి ఒక అబ్బాయి పార్కులో బెంచిమీద ఒకరి కళ్లల్లోకి ఒకరు చూస్తూ కూర్చున్నారు. వారి వెనుక పెద్ద జలపాతం. దానిమీద... 'ఇఫ్ యూ కెనాట్ అండర్‌స్టాండ్ మై సైలెన్స్. యూ కెనాట్ అండర్‌స్టాండ్ మై వర్డ్స్-''